ప్రజాశక్తి

గురువారం 5 అక్టోబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సా...గుతున్న పనులు

- అసంపూర్తిగా క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు
- దసరా ఉత్సవాలకు సమీపిస్తున్న గడువు
- ఇంకా బాధ్యతలు చేపట్టని దుర్గగుడి నూతన ఇఒ

ప్రజాశక్తి-వన్‌టౌన్

రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవస్థానమైన విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 23వ తేదీ వరకు జరగాల్సిన దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇంకా పది రోజుల సమయం మాత్రమే ఉన్నా ఏర్పాట్లు పూర్తి కాలేదు. రెండేళ్ల పాటు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించిన దుర్గగుడి ఇఒ దర్భముళ్ల భ్రమరాంబను రాష్ట్ర ప్రభుత్వ హఠాత్తుగా బదిలీ చేసి, డిఆర్‌ఓ క్యాడర్‌కు చెందిన శ్రీనివాస్‌ను నూతన ఇఒగా నియమించింది. దసరా ఉత్సవాలకు రోజులు దగ్గర పడుతున్నా ఆయన ఇప్పటివరకు బాధ్యతలు చేపట్టలేదు. దుర్గగుడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టే శ్రీనివాస్‌కు దసరా ఉత్సవాల నిర్వహణ కొత్త కాగా, మరోపక్క ఇప్పుడు ఉన్న పాలకమండలి కూడా దసరా ఉత్సవాల నిర్వహణలో పాల్గొనడం ఇదే ప్రథమం. ప్రతి దసరా ఉత్సవాలకు ఈ పాటికే అన్ని పనులు పూర్తిచేసుకుని, కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించేవారు. అలాంటిది ఉత్సవాలకు పది రోజులే ఉన్నా పనులు పూర్తిస్థాయిలో కాలేదు.

దసరా ఉత్సవాల సందర్భంగా యాత్రికుల కోసం ప్రతిఏటా వినాయకుని గుడి పక్క నుండి క్యూలైన్ల నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం వినాయకుని గుడి వద్ద నుండి ప్రారంభమైన క్యూలైన్లు దర్గా వద్ద వరకు నిర్మించారు. అయితే దర్గా నుంచి కేశఖండనశాల వరకు క్యూలైన్లు ఏర్పాటు చేయలేదు. దుర్గగుడి ఘాట్ రోడ్డు నుండి ఇంద్రకీలాద్రి పైవరకూ (మిగతా 6లో)

వినాయకుని గుడి వద్ద క్యూలైన్ పనులు

కనకదుర్గానగర్‌లో ప్రసాదం కౌంటర్లు

కేశ ఖండనశాల కోసం షెడ్డు పనులు

పెదన సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

అభివృద్ధికి ప్రణాళికలు

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్
- పెదనలో ఘనస్వాగతం
- కృష్ణాజిల్లాలో ముగిసిన వారాహి యాత్ర

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్ర సభకు మచిలీపట్నం, గుడివాడ, పామర్రు, పెడన నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో జనసేన, టిడిపి శ్రేణులు బుధవారం తరలివచ్చాయి. మచిలీపట్నం నుంచి బయలుదేరిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా జనసేన మచిలీపట్నం ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ నాయకత్వంలో వేలాది మంది జనసైనికులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర (మిగతా 6లో)

కొండపల్లి పారిశ్రామికవాడలో

ఎసిబి దాడులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి పారిశ్రామికవాడలోని సెంటారస్ ఫార్మా కంపెనీలో కొత్త బాయిలర్ ఏర్పాటుకు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సత్యనారాయణ రూ.5.50 లక్షలు డిమాండ్ చేశారు. చివరగా రూ.3.50 లక్షలు ఇవ్వాలని అనడంతో ఎసిబి అధికారులను సెంటారస్ ఫార్మా కంపెనీ యజమాని బాలచంద్రారెడ్డి ఆశ్రయించారు. దీంతో సత్యనారాయణ, అసిస్టెంట్ నాగభూషణంను ఎసిబి అధికారులు దాడులు (మిగతా 6లో)

నాగభూషణం

కమర్షియల్ గ్యాస్ ధర తగ్గించాలి

సిపిఎం ధర్నాలో బాబూరావు డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ

పెంచిన కమర్షియల్ గ్యాస్ ధరను రద్దు చేయాలని, గవర్నర్‌పేటలోని రోడ్లు, డ్రైనేజీలు, సైడుకాలువలు బాగు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బీసెంట్ రోడ్డులోని చేపల మార్కెట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న బీసెంట్‌రోడ్డులోనే రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేకపోవడం నగరపాలక సంస్థ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. స్థానికులు, వ్యాపారులు, హాకర్లు, వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. పన్నులు వసూలు చేయడం తప్ప అభివృద్ధి ఊసే ఈ ప్రభుత్వానికిగానీ, స్థానిక ఎమ్మెల్యేకుగానీ లేదన్నారు. చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, సైడ్‌కాలువలు పూడిక తీయకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చర్యలు (మిగతా 6లో)

విజయవాడ గవర్నరుపేటలో ధర్నా చేస్తున్న చిరువ్యాపారులు, స్థానికులు, సిపిఎం నాయకులు

పలుచోట్ల 'సంకల్ప సప్తాహ'

పెనుగంచిప్రోలు : అస్ప్రియేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా సంకల్ప సప్తహ కార్యక్రమాలు మండలంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని ముండ్లపాడు 2 అంగన్వాడీ కేంద్రం, వెంకటాపురం, పెనుగంచి ప్రోలు అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి, ఎంపిడిఒ ప్రసాదరావు, సర్పంచ్ కూచి నరసయ్య, గుడపాటి. లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది సంకురాత్రి జనార్ధనరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మోతీలాల్ మాట్లాడుతూ చట్టం అనేది అందరికీ సమానంగానే వర్తిస్తుందని, పేద, ధనిక తేడా లేకుండా తప్పు చేసిన ప్రతి ఒక్కరికి చట్టం దష్టిలో శిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రంగా నాగేంద్రబాబు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బడేమియా, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పథకాల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్, పార్టీ తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపి కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మైనార్టీ దళిత గిరిజన హక్కులను కాలరాస్తూ సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ఎన్ఎస్‌పి సాగర కాలవల ద్వారా నందిగామ నియోజకవర్గంలో చివరి భూముల వరకు సాగునీరివ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ నాయకులు పాలేటి సతీష్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపు నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లశ్యామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గింజపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ, గంపలగూడెంలో 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అడవి రావులపాడు, చందర్లపాడు పెండ్యాల గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఇంటికి వైద్యారోగ్య సిబ్బంది వెళ్లి ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి – ఉచితంగా మందులను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా, శిశు సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన స్టాళ్లను పరిశీలించారు. **గంపలగూడెం :** కనుమూరులో సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నితిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 1,050 మంది రోగులు పాల్గొనగా, ముగ్గురిని గుండె సంబంధం వ్యాధిగ్రస్తులుగా గుర్తించి, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. పలు రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి వీరులపాడు : బొబ్బర తెగులు సోకి నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి రైతు, కౌలు రైతుల సంఘాల డిమాండ్ బుధవారం వీరులపాడు మండలం చౌటపల్లి గ్రామంలో బొబ్బర తెగులు సోకి దెబ్బతిన్న మిర్చి పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం నాయకుల బందం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ దెబ్బతిన్న మిర్చి చేలను శాస్త్రవేత్తలు తక్షణమే పరిశీలించాలని, పంట నష్టపోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఈ సంవత్సరం సుమారు 2 వేలు ఎకరాలలో రైతులు మిర్చి పంటను సాగు చేశారు. మిర్చి మొక్క వేసిన 20 రోజుల నుంచి మొక్కల్లో పెరుగుదల లేక ఎర్రబడిపోయాయి. ఒక్కొక్క రైతు ఎకరాకు 80వేల నుంచి లక్షరూపాయల వరకు పెట్టుబడి పెట్టిఉన్నారు. ప్రభుత్వం తక్షణం శాస్త్రవేత్తలను పంపించి మిర్చి పంటను పరిశీలించి పంటల భీమా వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోడూరు పిచ్చేశ్వరావు, కౌలు రైతుల సంఘం మండలం కార్యదర్శి చాట్ల రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, రైతులు గురజాల శ్రీనివాసరావు, గురజాల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు

విరాళం ఇస్తున్న దాత నాగేశ్వరరావు

రాజన్న ఉచిత భోజనానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు 25 వేల రూపాయలు రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి వితరణగా అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు వితరణ అందజేశారు.

సిద్ధార్థ నగర్‌లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో ఏడవ వార్డు సిద్ధార్థ నగర్ లో బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం వార్డులో పర్యటించారు. వార్డులో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. పట్టణంలో దోమల నివారణకు చేపడుతున్న దోమల మందు పిచికారి, ఆయిల్ బాల్స్ వేయడంపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. దోమల లార్వాను ప్రారంభ దశలోనే నివారించాలని వార్డులలో వీధులతో పాటు ఖాళీ స్థలాల్లో శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధులలోని డ్రెయిన్ లతో పాటు, ప్రధాన డ్రెయిన్, కల్వర్ట్ లను మురుగు నీరు పారుదల పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ పాకల పాటికృష్ణ, బెజవాడ రాజశేఖర్, సచివాలయ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్

పరీక్షా పే చర్చకు మెహబూబి

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ మెహబూబి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుంచి లేఖ అందుకుంది. గత ఏడాది స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కొందరు విద్యార్థులు పరీక్షా పే చర్చ పేరుతో తమ అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వంతో ఆన్లైన్లో పంచుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ మెహబూబికి ప్రోత్సాహం ఇచ్చి పరీక్ష పే చర్చలో పాల్గొనే విధంగా చేశారు. బుధవారం ప్రధాని కార్యాలయం నుంచి అభినందన అందుకున్న మెహబూబి తండ్రి జాఫరుతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులతో ఆనందం పంచుకున్నారు. ఇన్చార్జి హెచ్ ఎం పి సునీల్ కుమార్, ముక్కా సత్యనారాయణ,వేగినేటి వెంకట రమణ, రాఘవాచారి, తదితరులు మహబూబిని అభినందించారు.

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను, కార్యక్రమాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జుజ్జూరు గ్రామంలో మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక రాము, వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ నిధులతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను అందజేశారు.

దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: పెన్ డౌన్ చేసిన దస్తావేజు లేఖరుల ఆందోళన 5వ రోజుకు చేరింది. దీంతో రిజిస్ట్రేషన్‌లు పూర్తిగా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయం రిజిస్ట్రేషన్‌లు లేక వెలవెలపోయింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో చేపట్టిన ఆందోళనలో ఇబ్రహీంపట్నం దస్తావేజు లేఖరుల అధ్యక్షుడు కొమ్మూరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు వీరభద్రరావు, హరిబాబు, చందు, వెంకట రమణ పాల్గొన్నారు. **నందిగామ :** ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 2.0 విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని నందిగామ మండల దస్తావేజులేఖరుల సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం నందిగామ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల సంఘం యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర ప్రగడ శేషగిరిరావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ఈ కొత్త విధానం అమలపరుస్తూ రిజిస్ట్రేషన్లు చేపడితే ప్రజలు పలు రకాల సమస్యలు ఇబ్బందులకు లోనవుతున్నారని తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు, హనుమంతరావు, వీరభద్రరావు, నరేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ...

నందిగామ కార్యాలయం వద్ద...

టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ పట్టణంలో 26 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన బుధవారం పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో కొణకంచి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున దీక్షను చేపట్టారు. వీరికి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ కండువాలు కప్పి దీక్ష ప్రారంభించారు. **తిరువూరు :** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి అధ్వర్యంలో తిరువూరు జైబావి సెంటర్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 22వ రోజు బుధవారం కూడా కొనసాగింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శవల దేవదత్తు దీక్షను ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, తిరువూరు మండల అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మసాని ఉమామహేష్, నాయకులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** పశ్చిమ టిడిపి కార్యాలయంలో 35 డివిజన్ కొట్టేటి సరిత ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షకు హాజరైన తెలుగుదేశం పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జిలు షేక్ హబీబ్, బెవర సాయి సుధాకర్, బడుగు గణేష్ పాల్గొన్నారు.

పలుచోట్ల 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 57 వ డివిజన్ 237 వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవీ రాజారమేష్‌తో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పర్యటించారు. న్యూ రాజరాజేశ్వరిపేటలో విస్తతంగా పర్యటించి.. 423 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు. వద్ధులు, ఆరోగ్య సమస్యలు ఉన్న వారు.. మందుల కోసం ఇందిరానాయక్ నగర్లోని అర్బన్ హెల్త్ సెంటర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు. **గంపలగూడెం :** ప్రజల అవసరాలు తీర్చడం ప్రభుత్వాలకు ప్రాథమిక బాధ్యతని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. ఊటుకూరు, గాదవారిగూడెం గ్రామాల్లో పలు అభివద్ధి పథకాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటైన సభలో మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దష్టికి వచ్చిన సమస్యలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగమే ఈ శంకుస్థాపనలుగా, పేర్కొన్నారు. గాది వారి గూడెంలో10 లక్షలతో నూతనంగా సీసీ రోడ్ల శంకుస్థాపన, ఊటుకూరులో 30 లక్షలతో సిసి రహదారులు, 46 లక్షలతో జల జీవన్ మిషన్ కింద మంచినీటి బోరు, మంచినీటి విస్తరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేసినట్లు తెలిపారు.

రక్తహీనత రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు

ప్రణాళికను అమలు చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు విద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి బాలికల్లో రక్తహీనత అధిగమించుట, స్థూల నమోదు నిష్పత్తి (జిఈఆర్)సర్వే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సేకరించిన నివేదికల ప్రకారం జిల్లాలో వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల్లో 23 వేల మంది బాలికల్లో రక్తహీనత సమస్య ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు సిద్ధం చేసిన కార్యచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. ఇందులో భాగంగా తొలుత గురువారం బాలికలకు రక్త పరీక్షలు చేసి రక్తహీనత ఉన్న వారిని గుర్తించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని లెక్చరర్లు, ఉపాధ్యాయులు రక్తహీనత ఉన్న బాలికలను దత్తత తీసుకొని వారు ప్రతిరోజు మధ్యాహ్న భోజనంతోపాటు ఐరన్ మాత్రలు తీసుకునేలా బాధ్యతలు అప్పగించాలన్నారు.పాఠశాలకు రాని రోజుల్లో కూడా వారు బాలికలు ఇంటి వద్దనే ఐరన్ మాత్రలు మింగారా లేదా అనే విషయం సంబంధిత ఉపాధ్యాయులు లెక్చరర్లు బాలికల తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు 15 రోజులకు ఒకసారి బాలికలకు రక్త పరీక్షలు చేయాలన్నారు. ప్రతి విద్యాసంస్థలో సంబంధిత ప్రిన్సిపాల్ లేదా ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు రక్తహీనత ఉన్న బాలికల పట్ల జవాబుదారితనంతో వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ తాహెర సుల్తానా, డివైఈవోలు సుబ్బారావు, పద్మారాణి, డివిఈవో ప్రసాద్,జిల్లా సైన్స్ అధికారి జాకీర్ హుస్సేన్ పలువురు ఎంఈఓ లు పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న దృశ్యం

పెన్షనర్ల వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మట్టా రంగానంద ప్రసాద్ వృద్ధాప్య పింఛన్ పొందుతూ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందారు. గ్రామంలో ఉన్న తోటి పెన్షన్ దారులు తలో 100 వేసుకుని రూ.35,500 లను ప్రసాద్ బార్య మట్టా రేణుకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టా మోహన్ నాంచారయ్య, పెన్షన్ దారులు కనపర్తి. శంకరయ్య, కనపర్తి. మోహనరావు, వెంకన్న పాల్గొన్నారు.

6న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 6 వ తేదీన అనగా శుక్రవారం ఉదయం 9 గంటలకు పెడన నియోజకవర్గం బంటుమిల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు "మెగా జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళా కు లోఎఫ్టానిక్స్ , హెటురో లాబ్స్, గోల్డ్ ప్రిన్స్ జ్యువల్ ఇండస్ట్రీ, వి . ఎన్.అర్.జ్యువలరీ మాన్యుఫ్యాక్చరర్స్, ముత్తూట్ ఫైనాన్స్, హెచ్ డి బి పి ఎస్ ఫ్లక్స్ టెక్ సొల్యూషన్స్, అపోలో ఫార్మసీ,అశోక్ లేలాండ్, నవత ట్రాన్స్పోర్ట్, ఫ్లిప్ కార్ట్ వంటి 11 ప్రముఖ కంపెనీలు వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ, బి.టెక్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.10 వేల నుండి రూ.30 వేల వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తగిన అర్హత పత్రాలతో అభ్యర్థులు ముందుగా www.apss-dc.in వెబ్సైట్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి మెగా జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో పాటు ఆధార్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో 6 తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు 94404 44033, 99664 89796, 99088 33350" నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

గన్నవరంలో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా గన్నవరంలో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న కక్షపురితమైన చర్యలను ముక్తకంఠంతో ఖండిస్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే గన్నవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్ష 22వ రోజు కొనసాగింది. బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రేమల్లె,కొత్తపల్లి, ఆరుగొలను, తిప్పనగుంట, రంగన్నగూడెం గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్ష లో పాల్గొన్నారు. వీరికి సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత,ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యం, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరు సాయి కళ్యాణి, మచిలీపట్నం పార్లమెంటు తెలుగు మహిళ అధికార ప్రతినిధి వడ్డెళ్ళి లక్ష్మీకుమారి, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. **ప్రజాశక్తి, గుడ్లవల్లేరు :** గుడివాడ టిడిపి పార్టీ నాయకులు వెనిగండ్ల రాము, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు సెంటర్లో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పెడనలోని తోటముల్లో పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు టిడిపి పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు స్థానిక సెంటర్ నుండి పెడన వరకు పెద్ద సంఖ్యలో బైకులపై ర్యాలీగా తరలి వెళ్లారు.

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 22వ రోజుకు చేరాయి. దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకలు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సనకా సుబ్బారావు, పోలగాని కష్ణయ్య, వేసుపోగు సుందరయ్య, దాసు శ్యాంప్రసాద్, సలుమూరి తిరుపతి, మానుపాటి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు విడుదల కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్‌లను బుధవారం మాజీ ఎమ్మెల్యే, గుడివాడ టిడిపి ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు పరామర్శించి వారి దీక్షకు మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష 26వ రోజు బుధవారం పెదపారుపూడి మండలం దోసపాడు గ్రామం గ్రామ పార్టీ అధ్యక్షుడు సజ్జ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ (చంటి) ,మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు ,రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, పామర్రు మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్లమెంట్ నాయకులు నన్నపనేని వీరేంద్ర, శ్రీనివాసరావు , క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 22వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం దీక్షల్లో చల్లపల్లి మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. దీక్షలను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు వారి మెడలో కండువాలు వేసి దీక్షను ప్రారంభించారు. దీక్షలో మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కాగా దీక్షలో చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, పార్టీ నాయకులు నిడమానూరు దిలీవ్, ఎంపీపీ కోట విజయ రాధిక, షేక్ నవీగోరి, వెంకట నరసయ్య పాల్గొన్నారు

పెదపారుపూడిలో...

అవనిగడ్డలో...

రేషన్‌దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ సివిల్ సప్లైస్ జిల్లాస్థాయి అధికారులు దాడులు నిర్వహించారు. మండలంలోని గొల్లనపల్లి లో రేషన్ డీలర్ షాప్ నెంబర్ 21లో బియ్యం అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో అధికారులు దాడి చేసి రికార్డులు పరిశీలించారు. 1425 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత డీలర్పై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు అధికారి ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా గన్నవరం పట్టణంలో పి. రంగారావు కు చెందిన బియ్యం దుకాణంపై దాడి చేసారు. 48 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లుగా గుర్తించారు. సంబంధిత వ్యక్తిపై 6ఎ కింద కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్ కు పంపుతామని మరో అధికారి సిహెచ్. శ్రీనివాసరావు చెప్పారు. పోలీస్ చర్యలు తీసుకోవాలని కోరుతూ విఆర్వో రిపోర్టు ఇచ్చారు. ఈ దాడుల్లో పీవీ రంగారావు, ఎన్ వి ఎస్ ప్రధాన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కౌలు రైతు మృతి

చింతయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని గరికపర్రు దక్షిణ దళితవాడలో అనారోగ్యంతో కౌలు రైతు మృతిచెందారు. గ్రామానికి చెందిన పచ్చిపాల కనక చింతయ్య (49) గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. భౌతికకాయాన్ని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్రం, మండల కార్యదర్శి గుడిసె వెంకట సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్ రావు, సర్పంచి వీరంకి రమాదేవి, వైసిపి నాయకులు నడకుదురు రాజేంద్ర, టిడిపి, వైసిపి, సిపిఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

8న రాష్ట్రస్థాయి ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 8వ తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లా తరపున రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటిలలో పాల్గొనే జట్ల ఎంపికను ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఎస్,ఎస్, కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఉమ్మడి కష్ణా జిల్లాల ఖో- ఖో సంఘం ఆధ్వర్యంలో అండర్ 18 బాలబాలికల ఖో- ఖో జట్ల ఎంపిక జరుతున్నట్లు కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘం కార్యదర్శి మడక ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2006 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువుల మొత్తం 250 పాయింట్లు మించకుండా ఉండాలన్నారు. క్రీడాకారులు మధ్యాహ్నము 2.00గంటల సమయంలో రిపోర్టు చేయలన్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి వచ్చు క్రీడాకారులు వారితో పాటు పదవ తరగతి మార్కు లిస్టు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావన్నారు. ఎంపికైన బాలబాలికల ఇరుజట్లకు శిక్షణ శిబిరంను నిర్వహించి, ఈనెల 20 నుండి 22 వరకు యాదమర్రి, చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి కష్ణా జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు మడక ప్రసాద్ తన ప్రకటనలో తెలిపారు.

6,7 తేదీల్లో శాప్‌లో ప్రవేశాలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీలలో శాప్ అకాడమీ ప్రవేశాలకు సంబంధించి జిల్లా స్థాయి ఎంపికలు మచిలీపట్నం లోని డి.ఎస్.ఏ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు డి.యస్ ఏ ముఖ్య శిక్షకురాలు కె. ఝాన్సీ లక్ష్మి బుధవారం తెలిపారు. సెప్టెంబర్ 30 2005 నుండి సెప్టెంబర్ 30 2011 మధ్యలో జన్మించిన వారు ఎంపికలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, బాడ్మింటన్, హాకీ, టెన్నిస్ క్రీడాంశాలలో ఎంపిక పోటీలు నిర్వహిస్తా మన్నారు. పుట్టిన తేదీ ధ్రువపత్రం, పాస్ పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు, క్రీడలలో సాధించిన ఉన్న స్థాయి ధ్రువ పత్రాలతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9494643658 ఫోన్ నంబర్ లో సంప్రదించాలన్నారు.

చెత్త కష్టాలు

తరలించిన చెత్త

- పేదల నివాసాల పక్కనే చెత్త డంపింగ్
- అనారోగ్య సమస్యలతో స్థానికులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని డివిఆర్ కాలనీలో చెత్త డంపింగ్‌తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.డివిఆర్ కాలనీలోని 17, 18 వార్డుల్లో సుమారు 50 వేల మంది జనాభా ఉన్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాల వారే. ఈ కాలనీలో రోడ్డుపక్కనే పెద్ద ఎత్తున టన్నుల కొద్దీ చెత్తను గుట్టలుగా పోసి తగలబెట్టడంతో చెత్త నుండి వచ్చే దుర్వాసన, కాల్చినప్పుడు వచ్చే పొగతో స్థానికులు నానా ఇబ్బందులూ పడుతున్నారు. కనీసం గాలైనా పీల్చుకోలేకపోతున్నామని, పొగవల్ల ఊపిరాడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నందిగామ మున్సిపాలిటీకి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం లేదు. అదేమంటే చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సరైన స్థలం దొరకడం లేదని అధికారులు కుంటి సాకులు చెప్తున్నారు. పాలకులు తలుచుకుంటే నందిగామ పట్టణంలో చెత్త డంపింగ్ ఏర్పాటు చేయటం పెద్ద సమస్య కాదు. తక్షణమే చెత్తను ప్రత్యామ్నాయ ప్రాంతాలకు తరలించి నందిగామలో శాశ్వతంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తను తగలబెట్టకుండా చూస్తాం ...జయరాం కమిషనర్

నందిగామ డివిఆర్ కాలనీలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని నందిగామ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం పేర్కొన్నారు. చెత్త తగలబెట్టకుండా చూస్తామని అన్నారు. నందిగామ పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

చెత్తాచెదారంతో ఇబ్బందులు పడుతు న్నాం: బత్తుల వెంకట రావమ్మ

డివిఆర్ కాలనీ : డివిఆర్ కాలనీ పక్కనే చెత్త భారీ ఎత్తున వేయడం వల్ల తాము ఉండలేకపోతున్నాము. చెత్త తగలబెట్టడం వల్ల పెద్ద ఎత్తున పొగలు వ్యాపిస్తున్నాయని, ఊపిరి ఆడటం లేదన్నారు.

శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయి. .. కే మల్లేశ్వరి

చెత్త వల్ల దుర్గంధవాసనతోపాటు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి తక్షణమే కాలనీలో చెత్త లేకుండా చేయాలి.

చెత్త తగలబెడుతున్నారు జి చంద్రకళ

పేదలు నివసించే ఏరియాలో మున్సిపాలిటీ వారు చెత్త వేసి తగలబెడుతున్నారు. పొగసూరటం వల్ల తాము శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాము.

చెత్త తడిసినప్పుడు వాసన భరించలేకపోతున్నాం....పి దుర్గ

వర్షాకాలంలో చెత్త తడిసినప్పుడు దుర్గంధమైన వాసనతో ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే కాలనీ నుండి చెత్తను తొలగించాలని కోరారు.

చెత్తను తొలగించకపోతే ఆందోళన చేపడుతాం .సయ్యద్ ఖాసిం సిపిఎం నాయకులు

నందిగామ డివిఆర్ కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సిపిఎం నందిగామ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం హెచ్చరించారు. నందిగా మున్సిపాలిటీలో చెత్తంతా పేదల నివసించే కాలనీకి తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా వేరేచోటకు చెత్తను తరలించి శాశ్వతంగా చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఉపాధ్యాయుల డిప్యుటేషన్‌పై వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ డివిజన్ పరిధిలోని పని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను దూర ప్రాంతాలకు వేసిన డెప్యూటేషన్‌లను పరిశీలించి సరిచేయాలని పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, సోలా రాఘవ రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ ఉప విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవాబ్ జాని, రాఘవ రాజు పలు అంశాలను ఉప విద్యాశాఖ అధికారి దష్టికి తీసుకుని వెళ్లారు. దూర ప్రాంతాల్లో నియమించిన ఉపాధ్యాయులకు దగ్గరగా అదే మండలంలో పని సర్దుబాటు చేయాలని కోరారు.

వివక్షతో కక్షపూరిత చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని విద్యానగర్ 6వ లైన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దళితుడైన కరిసే మధుకు ఫిష్ ఆంధ్ర మినీ అవుట్ లెట్‌ని మంజూరు చేసింది. చేపలు అమ్మటం కోసం అందరి మాదిరిగా ప్రభుత్వ స్థలంలో బడ్డీ కొట్టు వేసుకుని మున్సిపాలిటీ పన్నులను కట్టి చేపలను అమ్ముకొని బతుకుతున్నాను. సదరు బడ్డీ కొట్టుకు ఉత్తరం వైపున గల స్థల యజమాని తాలూకా కొందరు వ్యక్తులు కొన్న స్థలం లింకు డాక్యుమెంట్ల ప్రకారం కాకుండా తప్పుడు దారిలో ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలాన్ని సైతం రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు బాధితులు కరిసే మధు తెలిపారు. ఇదే కాకుండా పోస్టాఫీసు ఎదురుగా గల ప్రభుత్వ స్థలాన్ని సైతం ఆక్రమించిన వ్యక్తి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దళిత కుటుంబానికి చెందిన తాను ఏర్పాటు చేసుకున్న ఫిష్ ఆంధ్ర మినీ అవుట్ లెట్‌ని కక్ష పూరితంగా తొలగించడానికి చూస్తున్నారన్నారు. ధన బలంతో తనపై మున్సిపల్ అధికారులు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయం టౌన్ ప్లాన్ కార్యదర్శులను ప్రభావితం చేసి చేపల వ్యాపారానికి, బ్రతుకు దెరువును అంతరాయాన్ని కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జగ్గయ్యపేట పోస్టాఫీసు ఎదురుగా, పాత మున్సిపాలిటీ గోడ పగులగొట్టి ఏర్పాటు చేసిన షాపులు ఎదురుగా కనబడుతున్నా పట్టించుకోని అధికారులు, తన పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఆయా షాపుల వద్ద బుధవారం ప్లకార్డులను చూపిస్తూ వీటిని తొలగించాలని కోరారు.

సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యత మెరుగు పడు తుందని పౌర హక్కుల సంస్థ (సిసిఆర్) సభ్యుడు పద్మనాభుని మణిదీప్ పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు జాతీయ సమాచార హక్కు చట్టం వారోత్సవాలు జరుగునున్న నేపథ్యంలో బుధవారం మణిదీప్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సదరు సమాచార వివరాలను ప్రతి కార్యాలయంలో ఫోన్ నెంబర్‌తో సహా నమోదు చేయబడి ఉంటుందన్నారు. కార్యాలయాల్లో బోర్డులపై నమోదు చేయబడిన ఫోన్ నెంబర్ తో అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

బజాజ్ పల్సర్ ఎన్150 విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బెంజిసర్కిల్ వద్ద గల వరుణ్ మోటార్స్ షోరూమ్‌లో బజాజ్ 150 సిసి, పల్సర్ ఎన్150 ద్విచక్ర వాహనాలను బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్సర్ ఎన్150 వాహన మొదటి డెలివరీని నగరానికి చెందిన జి.రాజకు వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్యనారాయణ, బజాజ్ ఎ.ఎస్.ఎం.సదత్ భాషా అందజేశారు. ఈ సందర్భంగా సదత్ భాషా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పల్సర్ ఫోర్ట్‌ఫోలియోకు సరైన జోడింపుగా పల్సర్ ఎన్150ని విడుదల చేసినట్లు తెలిపారు. మన దేశంలో అత్యధికంగా ఎక్కువ మంది పల్సర్‌ను ఇష్టపడుతున్నారని తెలిపారు. విజయవాడ నగరంలో వాహనాలను తొలుత డెలివరీ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు.

9న ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

ప్రజాశక్తి. - తిరువూరు : ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో ఎల్ఐసి ఏజంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (సిఐటియు) ఆధ్వర్యంలో ఎల్ఐసి జోనల్ ఆఫీస్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాల స్థాయిలో) ముందు జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎఐఐ నాయకులు పంతంగి శ్రీనివాసరావు పామర్తి అంకులు ఏజెంట్లకు పిలుపునిచ్చారు. తిరువూరు ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ వద్ద ధర్నా వాల్ పోస్టర్లను బుధవారం వారు విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఎల్ఐసి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 1938 ఇన్సూరెన్స్ యాక్ట్ మార్పుతో భారతదేశంలో బీమా వ్యాపారాన్ని విదేశీ కంపెనీలు కూడా చేసుకునేలా ఎఫ్‌డిఐను పెంచినప్పటికీ అది భారతదేశ ఆర్థిక సంక్షేమానికి ఏ విధంగానూ ఉపయోగపడటం లేదన్నారు. ఐఆర్ డిఎఐ చేస్తున్న ప్రతిపాదనలు ఏజెంట్లకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు వెల్లడిచారు.

బ్యూటిఫికేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : రిటైనింగ్ వాల్ వెంబడి ఏర్పాటు చేస్తున్న బ్యూటిఫికేషన్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వర్ డిపి స్టేషన్ వరకు జరుగుతున్న రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు పనులను కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రాణిగారితోట పరిధిలోని కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి 1.25 కి.మి. పొడవున రూ.7.8 కోట్లు నగరపాలక సంస్థ నిధులు, అలాగే రూ.4.5 కోట్ల అర్బన్ గ్రీనరీ వారి నిధులతో నిర్మాణపు పనులు జరుగుతున్న రిటైనింగ్‌బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ రోడ్లు, బేస్‌మెంట్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగరవాసులకు అభివద్ధితో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు వీఎంసీ ప్రణాళికబద్ధంగా పార్కులను అభివద్ధి చేస్తోందని అన్నారు. నదీతీరంలో సాయంత్ర వేళ కుటుంబ సభ్యులతో గడిపేందుకు రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాకింగ్ ట్రాక్ ఒకేసారి 250-500 మంది వరకు వాకింగ్ చేసేందుకు సౌలభ్యంగా ఉండేలా ట్రాక్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఆహ్లాదాన్ని కలిగించేందుకు వివిధ రకాల మొక్కలతో గ్రీనరీని అభివద్ధి చేస్తున్నారని అన్నారు. నాలుగు మీటర్ల వెడల్పులో సైక్లింగ్ ట్రాక్, దానికి ఆనుకుని 10 మీటర్ల వెడల్పులో ఆహ్లాదకరంగా ఉండేలా పార్కు నిర్మించనున్నారని అన్నారు. పార్కులో ఓపెన్ జిమ్, గ్రూప్ సిట్టింగ్ ప్లేస్, షేడెడ్ సీటింగ్ ప్లేస్ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. పార్కు సందర్శిం చేవారి సౌకర్యం కోసం భారీసంఖ్యలో వాహనాల పార్కింగ్ అనువుగా స్థలాన్ని కేటాయించారని పేర్కొన్నారు. పార్కు ఎంట్రన్స్, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆకర్షణీయమైన ట్రీ ఫౌటెన్ స్టైల్ ఆర్చి అమర్చనున్నామన్నారు. రాత్రివేళ్లలో కళ్లు మిరిమిట్లు గొలిపేలా ఆర్చికి, లోపల వాకింగ్, సైక్లింగ్ ట్రాకింగ్కు కాంతి వంతమైన లైటింగ్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ కమిషనర్ స్వప్నిల్ దినకర్

40వ డివిజన్లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 40వ డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు భవానీపురం అల్లుడు పేట, బాల భాస్కర్ నగర్ ప్రాంతాలలో బుధవారం పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గడప గడపలో వచ్చిన సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంట ముంగిట వైద్యం చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

40వ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్ ఆంజనేయ రెడ్డి, ఆకుల

క్షతగాత్రుడికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి చేయి విరిగి, కే.ఎం.ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నందిగామ 4 వ వార్డు కౌన్సిలర్ మారం అమర య్యను నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం పరామర్శించారు. అమరయ్య ఆరోగ్య వివరాలను ఎంఎల్ఎ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎఎంసి చైర్మన్ మస్తాన్, నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లాబ్రహ్మేశ్వరావు (బ్రహ్మం),వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదంలో హోంగార్డు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలోని మునగచర్ల 65వ జాతీయ రహదారి వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనుక కారు ఢీకొట్టిన ప్రమాదంలో హోంగార్డు మృతి చెందారు. ఘటనలో నందిగామ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు విధులు నిర్వహిస్తున్న కిషోర్ (40) అక్కడికక్కడే మృతి చెందారు. హోంగార్డు కు భార్య, పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : 11 మంది పౌర హక్కుల నేతలపై ఎన్ఐఎ ఏజెన్సీ అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసనలు తెలిపారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వతంత్ర మీడియా ప్రతినిధులు, పౌర హక్కుల నేతలను అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఖండించారు. కేంద్ర ప్రభుత్వం దుందుడుకు చర్యలు ఖండించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నందిగామ కోర్టు ఆవరణలో విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

6న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న పోలినాయుడు

ప్రజాశక్తి-గన్నవరం : రవాణా రంగ కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాపాడాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ అక్టోబర్ 6 తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పోలినాయుడు పిలుపునిచ్చారు. బుధవారం గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విజయవాడలో ధర్నా చౌక్‌లో జరిగే మహా ధర్నాలో డ్రైవర్లు, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. దేశాభివద్ధిలో రవాణా రంగం యొక్క పాత్ర కీలకమైనదని, 85శాతం ప్రయాణికులు 60 శాతం వస్తువులు రోడ్డురవాణా ద్వారా జరుగుతున్నదన్నారు. జిడిపిలో రవాణా రంగం యొక్క భాగం 4.60 శాతంగా ఉన్నదనీ, వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి కల్పించే రంగం కూడా రవాణా రంగమేనని సుమారు 10 కోట్ల మంది రవాణా కార్మికులు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారని తెలిపారు. వీరిలో 95 శాతం మంది అసంఘటిత రంగంలో ఉన్నారనీ ఈ కార్మికుల స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయన్నారు. ప్రాణాలను సహితం ఫణంగా పెట్టి ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం ఎదుర్కొని 24 గంటలు రోడ్డుపైనే ఉంటున్నారనీ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన చేయకపోవడం వలన కుటుంబపోషణ కొరకు డ్రైవింగ్నే వత్తిగా చేసుకుని యువత ఆటో, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లుగా మార్పు చెందుతున్నారనీ తెలిపారు. వీరికి కనీసవేతనాలు లేవనీ ఇచ్చే వేతనం కూడా సక్రమంగా చెల్లించడం లేదని ఈ కార్మికులు చట్టబద్ధమైన పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, 8గంటలపని, వారాంతపు సెలవులకు నోచుకోవడంలేదన్నారు. సామాజిక భద్రతా లేదు, ఈ పరిస్థితులు మారాలన్నారు. ఎంతమంది కార్మికులు పనిచేస్తు న్నారనే దానితో నిమిత్తంలేకుండా స్వయం ఉపాధి కార్మికులతో సహా కార్మికులందరికీ చట్టబద్ధమైన ప్రయోజనాలను వర్తింపజేయాలన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న రోడ్డు రవాణా కార్మికులందరికీ సామాజిక భద్రత చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న దృశ్యం

బెరాకా సాయం అభినందనీయం : డిఇఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భవిష్యత్ కు బంగారు బాటలు వేసేది విద్య అని, విద్యార్థులకు విద్య దూరం కాకూడదని, బెరాకా మినిస్ట్రీ అందిస్తున్న సాయం నిజమైన ఫలితాలు ఇవ్వాలని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి తెహరా సుల్తానా ఆకాంక్షించారు. మచిలీపట్నం బెరాకా మినిస్ట్రీస్ చైర్మన్ బిఎస్ కిరణ్ పాల్ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ విద్యాసంస్థలలో చదువుతున్న 42 మంది విద్యార్థిని విద్యార్థులకు ఫీజు నిమిత్తం షుమారు రూ10 లక్షల చెక్కులను బుధవారం కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీ.ఈ ఓ తాహెరా సుల్తానా చేతుల మీదుగా అందించారు.అనంతరం డిఇఓ మాట్లాడుతూ విద్యకోసం బెరాకా సంస్థ విద్య కోసం అందిస్తున్న సాయం అభినందనీయం అన్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు పిల్లలకు బంగారు భవిష్యత్తు బాటలు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడి అజీజ్, ఉప విద్యాశాఖ అధికారి, యు వి సుబ్బారావు, మరియు. నాగిశెట్టి డానియల్, సూరత్ ప్రసాద్, . ఆశీర్వాదం, కాగిత రమాదేవి, ఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని బుధవారం తెలిపారు. మంగళవారం పెద్ద ఆవుటపల్లి సాయి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి బాల,బాలికల అండర్ 16 షూటింగ్ బాల్ పోటీలు జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ పోటీ ఎంపికలో 8వ తరగతి కు చెందిన ఆర్. తేజేష్,జి. నాగ బాలాజీ 10వ తరగతి చెందిన డి. చందు లు క్రీడ లో అసమాన క్రీడానైపుణ్యం ప్రదర్శించడం తో ఎంపిక కమిటీ ఈ ముగ్గురు క్రీడాకారులను ఉమ్మడి కష్ణా జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు భవాని తెలిపారు. ఈ నెల 18 నుండి మూడు రోజులపాటు తిరుపతి జిల్లా పీలేరు లో జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల షఉటింగ్ బాల్ పోటీలలో కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వీరిని ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను భవాని అభినందించారు.

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల ప్రాథమిక పాఠశాల(ఆర్)లో మధ్యాహ్న భోజన పథకంను బుధవారం ఎంఈఓ ఎన్ శివశంకరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నా యన్నారు. విద్యార్థుల విద్యాభివద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. వీటిని వినియోగించుకుని విద్యార్థులు వద్ధిలోకి రావాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వారానికి ఐదు రోజులు కోడి గుడ్లు, మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు వేరుసెనగలు (చిక్కీలు) పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నాగమురళి, ఉపాధ్యాయులు గోవర్ధన్ రావు, వంట ఏజెన్సీ దారులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు గైర్హాజరైన

అధికారులకు నోటీసులివ్వండి : జెసి

అర్జీలు స్వీకరిస్తున్న జెసి అపరాజితసింగ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమావేశాలకు రారు.. ఫోన్ చేస్తే స్పందించారు.. వారి శాఖ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావు ..ఇలా అయితే ఎలా ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి.. కాబట్టి ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకోండి అంటూ దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ నుద్దేశించి జిల్లా సంయుక్త కలక్టర్ అపరాజిత సింగ్ బుధవారం మచిలీపట్నం నియోజక వర్గానికి సంబధించి జిల్లా పరిషత్ సమావేశ హాలులో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పై వ్యాఖ్యలు చేశారు. తొలుత పెండింగ్ అర్జీల పై శాఖల వారిగా సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసం "జగనన్నకు చెబుతాం" ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంద న్నారు. కానీ జిల్లా కేంద్రమైన మచిలీపట్నం లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కొంతమంది జిల్లా స్థాయి అధికారులతో పాటు డివిజన్ ,మండల స్థాయి అధికారులు గైర్హాజరు అవ్వడంతో జేసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి సర్వేయర్ ఈ కార్యక్రమానికి ఎందుకు గైర్హాజరయ్యారని తహసిల్దార్ శ్రీవిద్యను జెసి ప్రశ్నించారు. అలాగే సర్వే శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఎక్కడ అని ఇన్చార్జ్ ఆర్డిఓ ను జాయింట్ కలెక్టర్ ప్రశ్నించారు. ఆ ఇద్దరు అధికారులు 10 నిమిషాల్లో తన ఎదుట ఉండాలని ఆమె ఆదేశించారు. దీంతో వారు వెంటనే కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. దీంతో జేసీ వారి ఇరువురు ని జగనన్నకు చెబుదాం (స్పందన)' కార్యక్రమానికి ఎందుకు రాలేదు అని అడగడంతో వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో జెసి వారి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్ కార్పెట్ వేసి మిమ్మల్ని ఆహ్వానించాలా.. తమాషా చేస్తున్నారా అని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. అలాగే ప్రజలు వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చే ఎండార్స్మెంట్లను తప్పనిసరిగా పరిశీలించి సరిగా ఇచ్చారో లేదో గమనించాలని అవసరమైతే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ,శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు . స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డీఈవో తాహెరా సుల్తానా, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డీఆర్డీఏ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్,ఐసి డి ఎస్ పిడి ఎస్ సువర్ణ, ఐకేపీ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకిత భావంతో చదువుకోవాలి

- ఫ్రెషర్స్ డే వేడుకల్లో కెయు ఉపకులపతి జి.జ్ఞానమణి

మాట్లాడుతున్న ఉపకులపతి జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం ఇంజ నీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం చదువుచున్న ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ డే ప్రోగ్రామ్ నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన, విశ్వవిద్యాలయ ఉపకులపతి జి.జ్ఞానమణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణలో, అంకిత భావంతో చదువుకోవాలని నిర్దేశించారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయలను విశ్వ విద్యాలయాలకు అధికారులు సమకూ ర్చుతారని అభయ మిచ్చారు. రిజిస్ట్రార్ పి. బ్రహ్మచారి మాట్లాడుతూ విద్యార్థులు వారికి నిర్దేశించిన విధి, విధాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, తదనుగుణంగా బాగా చదువుకొని వద్ధిలోనికి రావాలని ఉపదేశించారు. ప్రిన్సిపాల్ డా ఆర్.విజయ కుమారి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అందిస్తున్న సౌకర్యాల న్నిటిని గ్రంథాలయాలు, ల్యాబలే టరీలు ఇండోర్ స్టేడియం, ఆట స్థలాలు వంటివాట్ని ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా విద్యనభ్యసించి, అన్ని విధాల వద్ధిలోనికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్యసాధనకు వ్యక్తిగత ప్రేరణ మరియు ఏర్పాటు అనే అశం గురించి ఆంగ్ల ఆచార్యులు మరియు వైస్ ప్రిన్సిపాల్, ఆర్ట్సుఅండ్ సైన్స్ ఎమ్. కోటేశ్వరరావు ప్రసంగించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రన్సిపాల్ వై కే సుందర కష్ణ మారుతున్న టెక్నాలజీ అందిపుచ్చుకుని విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేసుకోవానికి కోరారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోటేశ్వరావు ను సత్కరించారు.

బోనస్ పంపిణీ చేస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు

పాడిరైతుల సంక్షేమమే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : పాడిరైతు ఆర్ధికాభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. పాడి రైతు సంక్షేమం మన మతం – అలుపెరగని సేవ మన అభిమతం" అనే కార్యక్రమంలో భాగముగా హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వేలేరు సొసైటీని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు బుధవారం ఉదయం సందర్శించి పాల ఉత్ప త్తిదారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి, వెన్నశాతం అభివద్ధికి చేపట్టాల్సిన అంశాలపై రైతులకు వివరించారు.కష్ణామిల్క్ యూనియన్ నిరంతరం రైతు సేవలోనే ఉంటుందన్నారు.సొసైటీ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు పాడి రైతుల తో సమావేశమైన చలసాని సొసైటీ అధ్యక్షులు డి రామారావుతో కలిసి పాడి రైతులకు బోనస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ క్లస్టర్ మేనేజర్ కీలారి కిరణ్ కుమార్ ,సంఘ పాలక వర్గ సభ్యులు, సూపర్ వైజర్ మరియు పాడి రైతుల పాల్గొన్నారు.

19వ రోజుకు దస్తావేజు లేఖర్ల ఆందోళనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రిజిస్ట్రేషన్ శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన నూతన ప్రైమ్2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ దస్తవేజు లేఖర్లు నిర్వహిస్తున్న పెన్డౌన్ కార్యక్రమం 19వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా చల్లపల్లి దస్తావేజు లేఖర్లు విచ్చేసి వారి సంఘీభావాన్ని తెలిపారు. అలాగే వారు కూడా గత పది రోజులుగా పెండవును కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సందర్భంగా దస్తావేజు లేఖలు మాట్లాడుతూ అవనిగడ్డలో గత 19 రోజులుగా పెన్డౌన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆవనగడ్డ దస్తావేజు లేఖర్ల రింగ్టోన్స్ పూర్తితో ఉభయకష్ణ జిల్లాల్లో అన్ని సబ్బు రిజిస్టర్ కార్యాలయాల వద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

ఎంఎల్‌సి తలశిల రఘురాం

ప్రజాశక్తి-విజయవాడ: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సిఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం అన్నారు. బుధవారం గొల్లపూడి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని 14 రూరల్ మండలాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో 257 క్యాంపులను నవంబర్ 9వ తేదీ వరకు, అర్బన్‌లోని యూపీహెచ్ సి పరిధిలో 47 క్యాంపులను ఈ నెల 5వ తేదీ నుండి నవంబర్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాలలో గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్, ఇఎన్‌టి, పీడియాట్రిషన్ వంటి 111 మంది స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఒ డా.యం.సుహాసిని, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ జె.సుమన్, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓ డా.ఉషారాణి, ఎంపిపి పాలడుగు జ్యోత్స్న, తహసీల్దార్ జాహ్నవి, ఎంపిడివో భార్గవి పాల్గొన్నారు.

మందుల కిట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాం, కలెక్టర్ డిల్లీరావు

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర పరిధిలోని కష్ణ లంక లో అంగన్‌వాడీ కేంద్రాంలు, వాటి నిర్వహణను ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్ ఇతర అధికారులతో కలిసి బుధవారం తనిఖీలు చేశారు. వీటితో పాటువన్ టౌన్‌లో గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, వాగు సెంటర్‌లో రేషన్ షాప్, ఎండియు వెహికల్, అంగన్‌వాడీ కేంద్రం, సత్యనారాయణపురంలో ఎకెటిపిఎం హైస్కూల్, జోజినగర్‌లో అంగన్‌వాడీ కేంద్రాలు, భవానీపురం హెచ్‌బి కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాలు, గొల్లపూడిలో ఎంఎల్‌ఎస్ పాయింట్‌లను వారు పరిశీలించి, వాటి నిర్వహణ తీరును నిర్వహుకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో పై స్కూలులలో పిల్లలకు పంపిణి చేసే గుడ్లు, రైస్, చిక్కీలు స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. అలాగే పై అంగన్‌వాడీ కేంద్రాలు లో బాలింత తల్లులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పంపిణి చేసే సరుకులు స్టాక్ రిజిష్టర్‌లు పరిశీలించారు. కష్ణలంకలోని రెండుఅంగన్‌వాడీ కేంద్రాలలో పాలు ప్యాకెట్ ఉండవలసిన దానికంటే అధికంగా ఉండడం గుర్తించారు. పై సెంటర్ లలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులపై తగిన చర్య తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను చైర్మన్ ఆదేశించారు. బాలింత తల్లులు, గర్భిణీ స్త్రీ లకు టిహెచ్‌ఆర్ క్రింద సరఫరా చేసే సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని చైర్మన్ ఆదేశించారు. వీటిల్లో ఏ విధమైన అవకతవకలకు పాల్పడినా తగు చర్య తీసుకోబడతాయని హెచ్చరించారు. గొల్లపూడిలో గల ఎంఎల్‌ఎస్‌పాయింట్ ను, సందర్శించి, రేషన్ డీలర్లు లకు వంద శాతం తూకంతో సరుకులు సక్రమంగా సరఫరా చేయాలని ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జికి సూచించారు.

ఎఆర్‌టిని సక్రమంగా అమలు చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

ఆరోగ్యవంతులై సంతానోత్పత్తి అవకాశం లేని వారికి మాత్రమే పునరుత్పత్తి, కృతిమ గర్భం ప్రక్రియను ఉపయోగించాలని, మానవాళి ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. పునరుత్పత్తి, కృతిమ గర్భ చట్టం ఎఆర్‌టి, సరోగసీ-2021 అమలుపై బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అవగాహనా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సంతానోత్పత్తి చికిత్సను అందించే క్రమంలో వైద్యులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. నేషనల్ రిజిస్ట్రీ ఆఫ్ బ్యాంక్స్ అండ్ క్లినిక్ ఆఫ్ ఇండియా ప్రకారం క్లినిక్‌లు తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలన్నారు. ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్‌తో సహాఅసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ, వంధ్యత్వంతో బాధపడుతున్న అనేక మంది వ్యక్తులకు కృతిమ అద్దె గర్భ ప్రక్రియ ఆశాజనకంగా ఉంటుందని, చట్టపరమైన, నైతిక మరియు సామాజిక సమస్యలను కూడా పరిగణంలోకి తీసుకుని చికిత్సను అందించేందుకు క్లినిక్ నిర్వాహకులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి డా. యం సుహాసిని, డిపియంవో డా. నవీన్, వైద్య అధికారిణి డా.వి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైద్యులు, అధికారులు

మొదటిపేజీ తరువాయి

సా...గుతున్న పనులు

క్యూలైన్లు నిర్మించారు. క్యూలైన్లు నిర్మించారుగానీ ఎండ, వానకు ఇబ్బంది లేకుండా పట్టాలు కట్టాల్సి ఉంది. ఇటీవల కొండరాళ్లు పడిన ప్రాంతాన్ని పూర్తిగా బారికేడ్లు పెట్టి రోడ్డు మూసేశారు. ప్రతిఏటా దర్గా నుంచి కేశఖండన శాల ముందు నుంచి క్యూలైన్లు ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కొండ రాళ్ల తొలగింపు చర్యలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. దర్గా నుండి దుర్గమ్మ ఘాట్ రోడ్డులోని క్యూలైన్లకు చేరే విధంగా పనులు ప్రారంభం కాలేదు.

పద్మావతి ఘాట్ ఎదుట నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని ఇరిగేషన్ స్థలంలో కేశఖండనశాలకు షెడ్లు నిర్మిస్తున్నారు. అలాగే దుర్గాఘాట్, పున్నమిఘాట్‌ల వద్ద కూడా కేశ ఖండనశాలలు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడే స్నానాలు చేసేందుకు ఇంకా షవర్లు సిద్ధం చేయాల్సి ఉంది. మహామండపంకు వెళ్లే కనకదుర్గా నగర్‌లో సుమారు 12 లడ్డూ ప్రసాదాల కౌంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంకా పది రోజుల సమయం మాత్రమే ఉన్నందున దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని యాత్రికులు కోరుతున్నారు.

కమర్షియల్ గ్యాస్ ధర తగ్గించాలి

తీసుకోకపోతే కార్పొరేషన్ ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. చిరు వ్యాపారులు వాడే కమర్షియల్ గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్‌కు రూ.200 పెంచడం దుర్మార్గమన్నారు. గృహ సిలిండర్‌పై రూ.200 తగ్గించనట్లే తగ్గించి కమర్షియల్ బండపై పెంచడం మోడీ మార్క్ పరిపాలనకు నిదర్శనమన్నారు. దీనివల్ల చిన్న వ్యాపారులు, రోడ్లపై టీ, టిఫిన్ బండ్లు నడిపే వారి ఉపాధి దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెంచిన గ్యాస్ ధరలపై కేంద్రాన్ని నిలదీయాలన్నారు. అనంతరం సచివాలయంలో రోడ్లు, డ్రైనేజీ, సైడ్ కాలవలు బాగు చేయాలని, కమర్షియల్ గ్యాస్ బండ ధర తగ్గించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నగర కమిటీ సభ్యులు వై.సుబ్బారావు, నాయకులు బి.లక్ష్మణరావు, కె.వెంకటేశ్వరరెడ్డి, భూలోకం, వై కష్ణ, కే గురుమూర్తి, సూరమ్మ, వై శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు

నాయకత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, జడ్పీ సెంటర్, వలందపాలెం, పోతేపల్లి, మీదుగా ర్యాలీలు పెడన వారాహి విజయయాత్ర సభ వద్దకు చేరాయి. పవన్ కళ్యాణ్‌పై దారిపొడవునా జనసేన కార్యకర్తలు పూల వర్షం కురిపించారు. గత నాలుగు రోజులుగా కృష్ణాజిల్లాలో చేపట్టిన వారాహి యాత్ర బుధవారంతో ముగిసింది. పెడన తోటమూల సెంటర్‌లో జరిగిన వారాహి విజయయాత్ర సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా చతుర్ముఖ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. పామర్రు నియోజకవర్గంలోని కూచిపూడి, అవనిగడ్డ నియోజకవర్గంలో ఘంటశాలలోని బౌద్ధారామం, మోపిదేవి ఆలయం, మచిలీపట్నం పోర్టు, పెడన కళంకారి, చేనేత, కైకలూరు నియోజకవర్గం కొల్లేరు సరస్సు ఆసరాగా చేసుకుని చతుర్ముఖాభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజం, ఏకో టూరిజంలకు ఈ ప్రాంతం అనుగుణంగా ఉందన్నారు.

పెడన నియోజకవర్గంలో అవినీతి

పెడనలో ఓ ప్రజాప్రతినిధి విపరీతమైన అవినీతికి పాల్పడుతున్నారని తమకు సమాచారం ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ ఇవ్వాలంటే రూ.20 వేలు, చెరువులు తవ్వుకోవడానికి రైతుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. తీర ప్రాంతంలోని సిఆర్‌జడ్ నిబంధనలను పట్టించుకోకుండా ఆక్వా చెరువులు తవ్వుతున్నారన్నారు. కృత్తివెన్ను మండలంలోని తీర ప్రాంత భూములు సర్వే నంబర్ 95లో వెయ్యి ఎకరాల్లో అక్రమంగా చెరువులు తవ్వారని, అక్రమాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన జనసైనికులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. కేసులు నమోదు చేస్తున్నారన్నారు. జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీటన్నిటికి చట్ట ప్రకారమే సమాధానం చెబుతామన్నారు.

ఎసిబి దాడులు

నిర్వహించి పట్టుకున్నారు. నాగభూషణం దగ్గర నుంచి రూ.2.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సత్యనారాయణ ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అడిషనల్ ఎస్‌పి స్నేహిత మాట్లాడుతూ బాయిలర్ ఏర్పాటు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా డబ్బులు డిమాండ్ చేసినట్లుగా తెలియడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ దాడుల్లో డిఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పీ శరత్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

16 నుంచి ఇవిఎంల తనిఖీ : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 16వ తేదీ నుండి ఈవిఎం ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ తనిఖీ ప్రారంభమవుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్పెషల్ సమరీ రివిజన్-2024లో భాగంగా ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ తనిఖీ, యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి), ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణకు సంబంధించి సమర్పించిన క్లయిమ్స్, అభ్యంతరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ ఐదో తేదీలోగా తనిఖీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతి రోజు ఉదయం తొమ్మిది నుండి రాత్రి ఏడు గంటల వరకు ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లలోని కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌లకు సంబంధించి బెల్ కంపెనీ నుండి వచ్చిన ఇంజనీర్ల పర్యవేక్షణలో అధికారులు ఎటిపి నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాకు వచ్చిన 5,700 బ్యాలెట్ యూనిట్లు, 4,180 కంట్రోల్ యూనిట్లు, 5,460 వివి ప్యాట్స్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి స్కానింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అనంతరం ఈవిఎంలకు కట్టుదిట్టమైన భద్రత కలి గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లోని ఈవిఎం గోడౌన్స్‌ను కలెక్టర్ పరిశీలించారు.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No:43/2021 in O.S.No.4/2019
Between:
Pinnamaneni Subhas Chandra Bose...Dhr
AND
Pinnamaneni Venkata Basava Sankara Rao .... Jdr
To,
Pinnamaneni Venkata Basava Sankara Rao, S/o. (late) Sri Krishna Murthy,
R/o. D.No.10/186-D1, Rajendra Nagar,
Gudivada, Krishna District, A.P,
పై నెంబరు E.P లో JDR అయిన మీకు ఆర్డరు 21, రూల్ 66 సి.పి.సి క్రింద నోటీసులు జారీ చేయు నిమిత్తము JDR అయిన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని ది 16-10-2023 వ తేదీన ఉదయం గం 10.30 ని లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలున్నయెడల తెలుపు కోవలెను. లేనియెడల సదరు పై E.P మీ పరోక్షమున తీర్మానింపబడును.
ఇట్లు
పల్లెం శ్రీహరి,
అడ్వకేట్ & నోటరీ, గుడివాడ,
సెల్ నెం.9298106466

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్‌ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 750.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 9492934845

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం : ఎంఎల్ఎ

చల్లపల్లిలో...

గన్నవరంలో...

గుడివాడలో...

పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించటమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం చల్లపల్లి గ్రామ సచివాలయం-3 పరిధిలోని ఎస్టీ కాలనీలో జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమం జరిగింది. శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. శిబిరంలో పేదలకు అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ప్రభుత్వ వైద్య రంగాన్ని మునుపెన్నడూ లేని స్థాయిలో అద్భుతమైన ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేశారన్నారు. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులకు, మందులకు కొరత లేకుండా సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నారు అన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవనాల నిర్మాణం, విస్తరణ, పడకల పెంపు, కాజువాలిటీల ఏర్పాటు ద్వారా రోగులకు సరైన వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ ఈఆర్వో వి.పార్వతి, అధికారులు, వైద్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలం లోని వేమవరం గ్రామంలోని మండల పరిషత్ స్కూల్ నందు బుధవారం "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 211 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు అలాగే ఇంటింటికి, సిహెచ్ఓలు,ఎ ఎన్ ఎమ్ లు, వాలంటీర్ లు నిర్వహించిన సర్వేలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారిని ఈ క్యాంపు కు తీసుకోని వచ్చి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తాను ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, సర్పంచ్ యం పద్మావతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ పరసా స్వర్ణకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలు పూర్తిగా ఆరోగ్యవంతులు అవుతారని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధ వారం స్థానిక బేతవోలు లోని ప్రభుత్వం పాఠశాలలో ఆరోగ్య కేంద్రంలో 26,27,28,29,30 సచివాలయాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, అర్బోగ్య మిత్రలు, ఎఎన్ఎంలు, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది, వైసీపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో సచివాలయం 3లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో సర్పంచ్. నిడమర్తి. సౌజన్య, నాగేశ్వరావు, ఎంపీపీ అనగాని రవి, జడ్పీటీసీ కోప్సన్ సభ్యులు ఎండి గౌసాని, జడ్పీటీసీ ఏప రాణి, వైస్సార్సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. పేదలకు వైద్య సేవలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం తీసుకువచ్చిందని రవి తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైద్య సలహాలు అందిస్తారని చెప్పారు. **ప్రజాశక్తి మోపిదేవి :** మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక గ్రామంలో సచివాలయం వద్ద బుధవారం పంచాయతీ సర్పంచ్ చింతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హారిక పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు ఎం శ్రావణి, పి.వి. ప్రణవ్ రాఘవ్, యస్ అనూష, లక్ష్మీ నాథ్, యస్ శ్రీరామ్ సాయి లు వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఆర్ రాంప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్పర్సన్ ఆర్ వెంకటరమణ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు బొమ్మసాని లక్ష్మణరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** ప్రజలందరూ ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం దోసపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంపు ద్వారా ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి సుమారు 119 రకాల మందులను ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపీపీ గోగం సురేష్ ,సర్పంచులు వికత స్వాతి , ప్రతిపాటి అశ్వర్థన్ రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడూరు :** గూడూరు మండలం కోకనారాయణ పాలెం సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి సంగా మధుసూదనరావు ప్రారంభించి శిబిరానికి వచ్చిన వారికి మందులు పంపిణీ చేసి తదుపరి ఐ సి డి ఎస్ ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గొరిపర్తి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం పెదబాబు, సర్పంచ్ బండి. అంజలి, వైస్సార్సీపీ నాయకులు సురేష్, రెడ్డి, భాను పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారని మండల అభివృద్ధి అధికారి విటల్ పాలు అన్నారు. బుధవారం పమిడి ముక్కల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజ్యలక్ష్మి వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత, వైయస్సార్ పార్టీ నాయకులు పాతూరి చంద్రపాల్ మైనేని కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, మన్నె కిషోర్ ఎంపీటీసీ సభ్యులు గురువిందపల్లి వంశీ, మారపాక మహేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పేద కుటుంబాల వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ తుంగల సుమతి దేవి ప్రశంసించారు. అవనిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేద ప్రజలకు మరింత వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంద న్నారు. జడ్పీటీసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ ఆర్పిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పంచాయతీ ఉప సర్పంచ్ కోడూరు సత్యనా రా యణ, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: గన్నవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ జంక్షన్ లో శ్రీ అభయాంజనేయ స్వామివారి ఆలయంలో బుధవారం బాపులపాడు మండలం టిడిపి శ్రేణులు తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి వేగిరెడ్డి పాపారావు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ అధికార ప్రతినిధి వడ్లీల్లి లక్ష్మీ, తెలుగు యువత జిల్లా కార్యదర్శి గండేపూడి నితీష్,హరికృష్ణ, యనమదల సుధాకర్ పాల్గొన్నారు. అలాగే బాపులపాడు మండలం లో తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు చెరుకూరి హరికృష్ణ, కలపాల వంశీ, నువ్వుల మధు సాయి, బోడిచర్ల స్వామి, వేగుంట సత్యం, జాస్తి భూపతి, భరత్ రాజ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లు తొలగింపు

ప్రజాశక్తి-విజయవాడ : రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధిలోని పాతపాడు, నున్న, అంబాపురం గ్రామాల్లో ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వేసిన అక్రమ లే ఔట్లను ఎపిసిఆర్డిఎ అధికారులు బుధవారం పోక్లయినర్తో తొలగించారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో అక్రమంగా వేసి ఉన్న లేఔట్లలో రోడ్లు, సర్వే రాళ్లను తొలగించినట్లు ఏపి సిఆర్డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... వ్యవసాయ భూములను ఎలాంటి అనుమ తులు తీసుకోకుండా రోడ్డులను నిర్మించి, ప్లాట్లుగా విడగొట్టి అమాయక ప్రజలకు విక్రయించడం వలన ప్రభుత్వ రాబడికి భారీ గండిపడుతుందని అన్నారు. సర్వే నెంబర్ 279/3బి, 536పి, 698 నున్న గ్రామము, 36/3 అంబాపురం గ్రామం, 363,366 పాతపాడు గ్రామాల్లో వేసిన రోడ్లను పొక్లయినర్తో ధ్వంసం చేశారు. అనధికార లేఔట్లలో ప్లాట్స్ అమ్ముట చట్టరీత్యా నేరమన్నారు. విక్రయించి నట్లయితే శిక్షర్హులని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. అనధికార లేఔట్లలో ప్లాట్స్ కొనుగోలు చేసినట్లయితే నష్టపోతారని, అంతేగాక చట్టప్రకారం చర్యలకు బాధ్యులవుతారని అన్నారు. అంతేగాక మౌలిక సదుపాయాలు కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.లే ఔట్లలో మౌలిక సదుపాయాలు రోడ్లు, వాటర్ సర్ఫరా, డ్రైనేజ్ తదితర సదుపాయాలు కల్పించి, పబ్లిక్ ఓపెన్ స్పేస్ వదలి సంబంధిత అధారిటీ నుంచి అనుమతులు తీసుకొనబడ తాయని అన్నారు. భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబ డతా యన్నారు. ఏపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధిలోని ప్రజలందరూ అనుమతి పొందిన లే ఔట్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలని కోరారు. ఏవైన అనధికార లే ఔట్లు గానీ , అనధికార కట్టడములు గుర్తించినట్లయితే వాట్సప్ నెంబర్ 7095599838, సంప్రదించవలసిన నెంబర్ 0866-2527154కు సమాచారం తెలపాలని వివేక్ యాదవ్ తెలిపారు.

అక్రమ లేఅవుట్లు తొలగిస్తున్న అధికారులు

భవన నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాదెళ్ల మనోహర్కి కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు గ్యారంటీ అయిన కేంద్ర చట్టం సంక్షేమ బోర్డుని కొనసాగి చేసేందుకు కృషిచేసి సహకరించాలని, నిర్మాణానికి ప్రధానంగా అవసరమైన సహజ వనరైన ఇసుకను ఉచితంగా అందించేందుకు, బిల్డింగ్ మెటీరియల్ సిమెంటు, కంకర, ఐరన్, కలప, ఎలక్ట్రికల్ సామానులు, రంగులు, శానిటరీ, హార్డ్వేర్, టైల్స్ తదితర సామానుల ధరలు తగ్గించి ప్రభుత్వ ఆదీనంలో ఉండేటట్లు కృషి చేయాలని కోరారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజనాల సురేష్, రాష్ట్ర ట్రెజరర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు నాదెళ్ల మనోహర్ కి బుధవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ట్రెజరర్ వేము పెదబాబు, మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు బందారు శ్రీనివా సరావు డివిజన్ నాయకు ఆరేపల్లి సాయి, జొన్నల శివరామయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : గ్రామీణ ప్రాంతాల నుండి పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని మానవత రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరరావు అన్నారు. బుధవారం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ గల మానవత సంస్థ కార్యాలయంలో ఐ ఎ ఎస్ కు ప్రిపేర్ అవుతున్న భోగాపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబానికి చెందిన యాళ్ళ సాయిదేవి కి మానవత విద్యానిధి నుండి మానవత హనుమాన్ జంక్షన్ శాఖ నుండి సాయి దేవికి ఐఎఎస్ కోచింగ్ నిమిత్తము 50 వేల ఆర్థిక సాయం అందించారు. మానవత విద్యా నిధి నుండి రూ.25,000 , మానవతా హనుమాన్ జంక్షన్ యూనిట్ నుండి రూ.19,000, ఘంటా సత్యనారాయణ, ఇందిరాదేవి దంపతులు రూ.5,000, జయలక్ష్మి 1,000 రూపాయలు మొత్తం 50,000 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవతా హను మాన్ జంక్షన్ యూనిట్ అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి ,సెక్రటరీ కళ్ళేపల్లి నారాయణరావు,కృష్ణాజిల్లా కోశాధికారి వడ్డీ రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, పివిఎస్ చలం పాల్గొన్నారు.

విద్యార్థులతో మసాజ్లు

- బయటి వ్యక్తులతో ఆటలాడిస్తున్న వైనం
- 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదు

విజయవాడ : గుంటుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో డ్రిల్ టీచర్ బి.నాగమణి విద్యార్థులచే మసాజ్లు చేయించుకుంటూ తన స్థానంలో మగవారిని కాంపౌండ్లోనికి రప్పించి వారిచే ఆటలాడిస్తుందని ఇబ్రహీంపట్నం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామానికి చెందిన తులసి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఎంఇఒ సాయి అధికారులను విచారణ చేయవ లసిందిగా అక్కడికక్కడే కలెక్టర్ ఆదేశించారు. ఇబ్రహీంపట్నం ఎంఇఒ శ్యాంబాబు నందిగామ డివై ఇఒ వెంకటప్పయ్యను విచారణ నిమిత్తం గుంటుపల్లిలోని జడ్పీ హైస్కూల్కు పంపగా విచారణ అనంతరం ఇలాంటివి జరుగుతూనే ఉంటాయని పట్టించుకో కూడదని ఇంకెప్పుడు ఎలాంటివి జరగకుండా చూస్తామని హామీ ఇస్తూ మీ పిల్లలను రేపటినుండి స్కూలుకు పంపించాలని సూచించారు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంకు చెందిన ఒక రిపోర్టర్ కూడా డబ్బు ఎర చూపినట్లు, తమ కుమార్తెను పదో తరగతి పాసయ్యేలా చూస్తామని చెప్పినట్లు విద్యార్థి తల్లి వాపోయారు. ఈ సంఘటనపై స్పందించి వెంటనే చర్యలు తీసుకో వాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

నేడు ఆటల పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు తెలిపారు. నగరంలోని అజిత్ సింగ్నగర్లోని మాకినేని బసవపున్నయ్య ఇండోర్ స్టేడియంలో గురువారం ఆటల పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారిని సివి రేణుక ప్రారంభిస్తారని బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ ఆటల పోటీల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. గురువారం సాయంత్రం జరిగే ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు హాజరవుతారని తెలిపారు.

పనులు పరిశీలిస్తున్న కమిషనర్

ఫుట్‌పాత్ నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : బందర్ రోడ్డులో జరుగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బందరు రోడ్డులోని హై కోర్ట్ జడ్జి క్యాంపు ఆఫీసు ఎదురు సబ్ కలెక్టర్ పెట్రోల్ బాంక్ పక్కన జరుగుతున్న కారిడార్ ఫూట్ పాత్ నిర్మాణ పనులను బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణ నిబంధనలను, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. బందరు రోడ్డులోని ఇరువైపులా 7 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రూ. 7.8 కోట్లతో కారిడార్ ఫూట్ పాత్ నిర్మాణ పనులను జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు 3 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి అయ్యాయని, ఇంకా 3.7 కిలోమీటర్ల మేరకు పనులు జరుగుతున్నయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, వి.చంద్ర శేఖర్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదుల విధులు బహిష్కరణ

జగ్గయ్యపేట: బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులైన టి.ఆంజనేయులు, పిచ్చుక శ్రీనివాస్ ఇళ్ల కార్యాలయాలపై ఎన్ఐఎ (జాతీయ పరిశోధన సంస్థ) సోదాల పేరుతో దాడులు జరిపి భయభ్రాంతులకు గురిచేసి, వారి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు తదితరాలను స్వాధీనం చేసుకుని వారి వత్తికి ఎన్ఐఎ పోలీసు వారు ఆటంకం కలిగించడాన్ని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఎన్ఐఎ పోలీసులు ఎంక్వైరీ పేరుతో గంటలపాటు వాళ్లను ప్రశ్నించి ఇబ్బందులకు గురిచేసిన వారి అక్రమ చర్యలను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం విధులు బహిష్కరణ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ కాంతారావు, జెనరల్ సెక్రటరీ మెట్టెల ఆంజనేయులు, బార్ సభ్యులు, పోలా నాగరాజు, గంట కష్ణ రాజు, శ్రీనివాస్ గౌడ్, యమ్ గోపినాథ్, ఆలేటి కిషోర్, రాయపూడి శ్రీనివాసరావు, అన్నెపాగ సుందరరావు, దామల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - తిరువూరు : ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు విధులకు ఒకరోజు స్వస్తి పలికి తిరువూరు సబ్ పోస్ట్ కార్యాలయం వద్ద బుధవారం సమ్మె చేశారు. ఎనిమిది గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, సీనియర్ జిడిఎస్ ఉద్యోగుల 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్యూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, గ్రాట్యుటీ రూ 5 లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవ్‌ను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలని, జిడిఎస్, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, కమలేష్ చంద్రకమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణరావు, ఎస్ కుమారి, హరిప్రసాద్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్లు సమాజాన్ని ప్రతిబింబిస్తాయి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కార్టూన్స్ సమాజాన్ని అత్యంత దగ్గరగా ప్రతిబింబిస్తాయని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కోసా, ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కార్టూన్స్ వేయటంపై శిక్షణా శిబిరాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపిశెట్టి మల్లయ్య విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా స్వల్ప మాటలతో, చిట్టిచిట్టి బొమ్మలతో అద్భుతమైన సందేశాన్నిందించటమే కాకుండా ఆలోచింపజేస్తాయన్నారు. మానవ జీవితంలోని చాలా అంశాలను కార్టూనిస్టులు చాలా అద్భుతంగా వేసి సమాజాన్ని జాగృతం చేస్తున్నారని వివరించారు. విద్యార్థులకు కార్టూన్స్‌లో శిక్షణ ఇవ్వటం ద్వారా వారిలోని నైపుణ్యాలను పదును పెట్టడం అభినందనీయమన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న అంశాలలో నిరంతర సాధన చేయటం ద్వారా మరింత రాణింపును పొందాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కమిటీ సభ్యులు యేండూరి కిషోర్, కార్టూనిస్టులు నాగిశెట్టి, రాము, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యాపకులు డాక్టర్ జీ కష్ణవేణి, వీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న దృశ్యం

'వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తాం'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్‌లోని సిద్ధార్థ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా దసరా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గోకరాజు గంగరాజు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శ్రీ దేవి నవరాత్రి మహెూత్సవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి పోస్టర్, ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ.. దసరా అంటే గుర్తుకు వచ్చేది మైసూరు నగరం, అలాంటి మైసూర్ నగరాన్ని తలపించేలా దసరా ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తామని తెలిపారు. పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్ లోని సిద్దార్థ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల గ్రౌండ్ లో ఈ నెల 15 వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. వైస్ ఛైర్మెన్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ 15 నుండి 24 వరకు జరిగే ఈ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుపుతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

8న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని ఎం.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ 37వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.జె.నాయుడు తెలిపారు. సూర్యారావుపేటలోని హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యారావుపేటలోని హాస్పటల్ ప్రాంగణంలో జరిగే వైద్య శిబరాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ మన్మథరావు ప్రారంభిస్తారన్నారు. ఈవైద్య శిబిరంలో బిపి, షుగర్, బిఎండి (ఎముకల అరుగుదల పరీక్ష), ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, డిజిటల్ ఎక్స్‌రే, జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్, డైటీషజయన్ సేవలు , ఫిజియోథెరపీ సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అలాగే వైద్య శిబిరంలో భాగంగా హాస్పటల్ వార్షికోత్సవం సందర్భంగా ఎంఆర్ఐ స్కాన్ కేవలం రు. 2500లకే చేయనున్నట్లు తెలిపారు. హాస్పటల్ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీన పాఠశాల విద్యార్థులకు ' చైల్డ్ ఒబేసిటీ 'పై అవగాహణా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసదస్సులో భాగంగానే పాఠశాల , కళాశ్శాల విద్యార్థులకు చిత్రలేఖనం, వకృత్వం, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు ఉంటాయన్నారు.

మాట్లాడుతున్న ఎం.జె.నాయుడు

ప్రాంగణ ఎంపికల్లో ఎంవిఆర్ విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎం.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గత సెప్టెంబరులో జరిగిన ప్రాంగణ ఎంపికలలో తమ కలాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యున్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, డాక్టర్ ఏడు కొండలు తెలిపారు. గరవ్నరుపేటలోని ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.ఎన్. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సంస్థ తమ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించగా తమ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. సివిల్ 2023 పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. వీరికి కంపెనీ రూ.2.5 లక్షల వేతనం సంవత్సరానికి ఇవ్వనుందని తెలిపారు. తమ విద్యార్థులు మహిమా రాణి, సుధారాణి, నవ్యశ్రీ ముగ్గురు ఉన్నారన్నారు. వీరితో పాటు తమ విద్యార్థులు ఎంతో మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నారని తెలిపారు. తమ కళాశాల విద్యతో పాటు ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంనలో కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాసబాబు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.బాలకృష్ణ , టి. అండ్ పి ఆఫీసర్ విజయ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అపురూప చిత్రాలను గీయడం ద్వారా సమాజాన్ని జాగృతం చేస్తున్న విజయవాడ హౌసింగ్ బోర్డుకాలనీకి చెందిన 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు తాజాగా ప్రతిష్టాత్మక డ్రీమ్ పెయింట్‌బ్రష్ హెరిటేజ్ హానర్ అవార్డు 2023 లభించింది. జాతీయస్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన చిత్రకళ పోటీల్లో బెస్ట్ 30గా బొండాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. బుధవారం పోస్టు ద్వారా ఈ అవార్డును అందుకున్న బొండా జగన్మోహనరావును పలువురు చిత్రకారులు అభినందించారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతు గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను చిత్రించిన బొండా జగన్మోహనరావు అనేక సమకాలీన సామాజిక అంశాలపై కూడా వందలాది చిత్రాలను గీశానని తెలిపారు.

వేతన ఒప్పందం వర్తింపజేయాలి

విజయవాడ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జె.ఎల్.యం గ్రేడ్-2 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) విజయవాడ సర్కిల్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త కార్యా చరణలో భాగంగా బుధవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసి నట్లు రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రాజు, జి.కనకలింగేశ్వరావు గౌరవాధ్యక్షులు ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.అనీల్ కుమార్ రామకష్ణ,దుర్గారావు,శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.హనుమయ్య పాల్గొన్నారు.

షూటింగ్ బాల్‌లో శ్రీ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : షూటింగ్ బాల్ క్రీడల్లో నందిగామ శ్రీ విద్యాలయం సీబీఎస్ఇ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ కందుల మల్లికార్జున రావు డైరెక్టర్ మేకల రాము బుధవారం తెలిపారు. కష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్దఔటుపల్లి గ్రామంలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల మైదానంలో జరిగిన షూటింగ్ బాల్ క్రీడల్లో ఎన్టీఆర్ జిల్లా నుండి శ్రీ విద్యాలయం సీబీఎస్ఇ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్లకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి జట్లకు ఎంపికైన టి.విపుల్ వెంకట్, జి.ఫణిందర్, ఎ.మహేష్, ఎన్.జ్ఞానాక్షయ, ఎ.మాధవి, ఎం.హరిణి, ఎస్.హేమశ్రీ, బి శరణ్య, వీ కుందనికలను శ్రీ విద్యాలయం సీబీఎస్ఇ పాఠశాల చైర్మన్ కందుల మల్లికార్జునరావు, డైరెక్టర్ మేకల రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లలిత, రవి, పాఠశాల పి ఇ టి వి హరికుమార్ తదితరులు అభినందించి ప్రోత్సహించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 6వ డివిజన్ నందు దివ్య జ్యోతి ఎస్ఎల్ఎఫ్ పరిధిలో ఉన్న ఎస్‌హెచ్‌జి సభ్యురాలు అయినా ఎ.సుజాత రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. సుజాత కుమార్తెకు రెండు కాళ్ళ విరగడం వలన సమాఖ్య తరుపున సభ్యులు స్వచ్ఛందంగా రూ.80,000 ఎస్‌హెచ్‌జి సభ్యురాలు కుమార్తె పేరున డిపాజిట్ చేశారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) కె శకుంతల చేతులు మీదుగా అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.